Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 163 | హైదరాబాద్ | బుధవారం 06 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## విజయ్ పొత్తు ఎవరితో?

మెజారిటీ మార్క్‌కు అడుగుదూరంలో ఆగిన హీరో.. ఆసక్తి కనబరుస్తున్న కాంగ్రెస్!

ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని టీవీకే లేఖ

అసెంబ్లీ బలనిరూపణకు 2 వారాల గడువు కోరిన పార్టీ

కొత్త ఎమ్మెల్యేలతో సమావేశమైన విజయ్

చెన్నై: ద్రవిడ రాజకీయాలను మట్టికరిపిస్తూ జనం మద్దతుతో ప్రభంజనంలా దూసుకొచ్చిన యువనేత, టీవీకే చీఫ్ విజయ్ తమిళనాట నూతన ప్రభుత్వ ఏర్పాటుకు అడుగుదూరంలో ఆగిపోయారు. మరో పది మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు

- మిగతా 2వ పేజీలో




బీఆర్ఎస్ పార్టీ నేడు వరంగల్ వేదికగా రైతు సంగ్రామ సదస్సు నిర్వహించనుంది. ఇక తెలంగాణ నెక్ట్ టార్గెట్ అంటున్న బీజేపీ ఏకంగా ప్రధాని నరేంద్రమోదీని రంగంలోకి దింపుతోంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు ముందు సైతం ఇలాంటి పోస్టే చేయడంతో ఇప్పుడిక కాషాయదళం తెలంగాణపై పూర్తి ఫోకస్ పెట్టనుందని భావిస్తున్నారు.

# ఢీ అంటే ఢీ..!

## తెలంగాణలో వేడెక్కిన రాజకీయం

నేడు బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు.. అదే రోజు కాంగ్రెస్ కిసాన్ మేళాలు

ఈ నెల 10న రాష్ట్రానికి ప్రధాని మోదీ.. రైతుల్లో పట్టుకోసం బీఆర్ఎస్ యత్నం

చేసింది చెప్పుకునే ప్రయత్నంలో కాంగ్రెస్.. భవిష్యత్ దిశానిర్దేశనంలో బీజేపీ

తగ్గేదెలే అంటున్న ప్రధాన పార్టీలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కాయి. ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్లు సమయం ఉండగానే మూడు ప్రధాన పక్షాలు జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పటికే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేడు (బుధవారం) వరంగల్ వేదికగా రైతు సంగ్రామ సదస్సు నిర్వహించనుంది. ఇక తెలంగాణ నెక్ట్ టార్గెట్ అంటున్న బీజేపీ ఏకంగా ప్రధాని నరేంద్రమోదీని రంగంలోకి దింపుతోంది. ఈ నెల 10న సికింద్రాబాద్‌లో భారీ సభ నిర్వహిస్తోంది. ఇలా మూడు ప్రధాన పార్టీలు వచ్చే ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతుండటంతో ఎన్నికలకు రెండున్నరేళ్ల ముందు రాజకీయం మే నెల ఎండలకంటే ఎక్కువ మండుతోంది.

ఇటీవల జగిత్యాల సభతో మంచి ఊపు మీదున్న బీఆర్ఎస్ ఆ తర్వాత తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించింది. రెండు కార్యక్రమాల్లోనూ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు. ఆ తర్వాత ఆయన ఇక జనంలో ఉండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు గోస పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కొనుగోలు కేంద్రాలకు తెచ్చి.. కుప్పల వద్ద కాపలా ఉంటున్నారు. అయినా కొనేవారు లేరన్నది బీఆర్ఎస్ ఆరోపణ. అలాగే, సవాలక్ష సమస్యల్లో రైతులు ఉన్నారని ఆ పార్టీ

- మిగతా 2వ పేజీలో



అక్రెడిటేషన్ కమిటీ నిర్ణయాలపై

## హైకోర్టులో పిటిషన్లు

కమిటీల నిర్ణయాలను నిలిపి వేయాలని టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

జీవో 229 రద్దుకు మరో పిటిషన్ దాఖలు

హైదరాబాద్, మే 05 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో మీడియా అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై వివాదం తలెత్తింది. అక్రెడిటేషన్ కమిటీల నిర్ణయాలను నిలిపివేయాలంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైకోర్టును ఆశ్రయించింది. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మంగళవారం దాఖలు చేసిన పిటిషన్‌లో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ (ఎస్మ్యాక్), జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎమ్యాక్)లలో తమ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా కమిటీలను ఏర్పాటు

- మిగతా 2వ పేజీలో



## రాజీనామా ప్రసక్తే లేదు

ప్రజాతీర్పుతో ఓడలేదు.. కుట్ర వల్లే ఓడిపోయాం

బీజేపీతో పోరాడలేదు.. ఈసీతో పోరాటం

ఇండి కూటమి బలోపేతం కోసం కృషి చేస్తా

ఎన్నికల తర్వాత మీడియాతో మమతా బెనర్జీ

కోల్‌కతా: పదిహేనేళ్ల తృణమూల్ పరిపాలనా కోటలను ప్రజాతీర్పుతో బద్దలుకొట్టామని బీజేపీ ప్రకటించుకుంటుంటే పూర్తిగా కుట్రతోనే తమను కూలదోశారని టీఎంసీ చీఫ్ మమతాబెనర్జీ నిప్పులుచెరిగారు. పశ్చిమబెంగాల్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక విజయం తర్వాత మమత

- మిగతా 2వ పేజీలో

## దీదీ వల్లే.. మోదీకి క్రేజ్!

బెంగాల్‌లో కమలవికాసానికి కారణమదే.. నిన్నటి వరకు అజేయ శక్తి.. నేడు ఓటమి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

పశ్చిమబెంగాల్‌లో పాగా వేయాలన్న బీజేపీ కల సాకారమైంది. ఎన్నో ఎళ్లుగా వారికి చిక్కని ఆ రాష్ట్రంలో ఇప్పుడు కాషాయజెండా రెపరెపలాడుతోంది. నిన్నటి వరకు అజేయశక్తిగా ఉన్న ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తుణముల్ కాంగ్రెస్ అధినేత్రి ఇంటి దారి పట్టడానికి.. బీజేపీ తిరుగులేని మెజారిటీ సాధించడానికి మోదీ షా ద్వయం వ్యూహాలతో పాటు దీదీ స్వయంకృతపరాధం సైతం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆమె వల్లే బెంగాల్‌లో మోదీకి క్రేజ్ పెరిగిందని అంటున్నారు. బీజేపీ సాధించిన ఈ విజయానికి పరోక్షంగా పునాది వేసింది మమతా బెనర్జీయేనన్నది నిష్ఠుర సత్యం. రాజకీయాల్లో ఏ పార్టీ అయినా తన ప్రత్యర్థిని బలహీనపరచాలని కోరుకుంటుంది. కానీ, మమత ఒక అడుగు ముందుకు వేసి ప్రతిపక్షమే లేకుండా చేయాలని భావించారు. 2011లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆమె ప్రాధాన్యత పరిపాలన కంటే, వామపక్షాల ఉనికిని తుడిచిపెట్టడంపైనే ఉండిపోయింది. లెఫ్ట్ పార్టీల కేడర్‌ను చెల్లాచెదురు చేయడం, వారి కార్యాలయాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఆమె ఒక రాజకీయ శూన్యాన్ని సృష్టించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎప్పుడూ ఒక ప్రత్యామ్నాయం అవసరం. లెఫ్ట్ పార్టీలను, తాను వచ్చిన కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయడం ద్వారా.. ఆ ఖాళీని భర్తీ చేసే




అవకాశాన్ని ఆమె స్వయంగా బీజేపీకి కట్టబెట్టారు.

### కాషాయం కట్టిన కమ్యూనిస్టులు?

బెంగాల్ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. నిన్నటి దాకా కొడవలి-సుత్తి

- మిగతా 2వ పేజీలో

# ఔటర్‌పై మరింత భద్రత

ప్రమాదాలు నివారించే దిశగా అడుగులు

ప్రాణాలకు ప్రాధ్యానం ఇవ్వండి

సీ పీ సజ్జనార్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)



మహానగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)పై ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడంతో పాటు రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టే దిశగా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధ్యక్షతన టీజీఐసీసీసీలో మంగళవారం కీలక సమన్వయ సమావేశం జరిగింది. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఐఏఎస్, హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ .వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ ఐఎఫ్ఎస్ తో పాటు ఎన్‌హెచ్ఏఐ, జీహెచ్ఎంసీ, హెచ్‌జీసీఎల్, ఐఆర్బీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలు, అదనపు డీసీపీలు ఈ భేటీలో పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు. తొలుత ఓఆర్ఆర్ నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రతినిధుల పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. రోడ్ సేఫ్టీపై తీసుకుంటున్నచర్యలు గురించి వివరించారు. అనంతరం హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలతోనే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. నిత్యం సగటున 2.80 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ మార్గంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం సగటున రోజూ ఐదారు ప్రమాదాలు జరుగుతున్నాయని, సమన్వయంతో పనిచేస్తూ వీటిని సున్నాకు తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి కేవలం చలాన్లు విధించడమే కాకుండా ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని, అలాగే ఓఆర్ఆర్ పైకి ప్రవేశించే వాహనదారుల మొబైల్స్‌కు భద్రతా సందేశాలు పంపాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ట్రాఫిక్ మార్షల్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు. బ్రేక్‌డౌన్ మినహా ఇతరత్రా కారణాలతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్ పై వాహనాలను నిలుపకూడదని, అనివార్య పరిస్థితుల్లో ఆపాల్సి వస్తే తక్షణమే హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి.. తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకుని ఎడమ వైపు చివరి లేన్‌లో మాత్రమే నిలపాలని స్పష్టం చేశారు. గత నాలుగు నెలల గణాంకాలను పరిశీలిస్తే.. నిద్రమత్తు వల్ల 33 శాతం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల 25 శాతం, అతివేగంతో 15 శాతం, టైర్లు పేలడం

- మిగతా 2వ పేజీలో

## బెంగాల్ పీఠంపై కూర్చునేది ఎవరు?

సువేందు , అగ్నిమిత్ర పాల్, రూపా గంగూలీ, దిలీప్ ఘోష్

సువేందుకి అత్యధిక అవకాశాలు

రాష్ట్ర బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య పేరూ పరిశీలనలో

అగ్నిమిత్రపాల్ తదితరులూ పోటీలో..

కమ్యూనిస్టుల కంచుకోటలను బద్దలుకొట్టి 15ఏళ్లు ఏకఛత్రాధిపత్యంగా పశ్చిమబెంగాల్‌ను ఏలిన మమతాబెనర్జీని ఘోరంగా ఓడించి ఇంటికి సాగనంపిన కమలనాథుల్లో ఎవరు రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీలో ఆసీనులవుతారనే ప్రశ్న

- మిగతా 2వ పేజీలో





## UAE పై దాడులు

భారతీయులకు గాయాలపై ప్రధాని మోదీ కీలక ప్రకటన!

హర్మ్యూజ్ మీదుగా సురక్షిత నౌకాయానం.. అత్యంత కీలకం.. యూఏఈపై దాడులు

ముగ్గురు భారతీయులకు గాయాలు

యూఏఈపై దాడులను ఖండిస్తూ మోదీ ట్వీట్

యూఏఈకి భారత్ సంఘీభావం

న్యూఢిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌పై దాడులను ఖండిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మోదీ ట్వీట్ చేశారు. ఫుజైరాలోని ఒక ప్రధాన చమురు

- మిగతా 2వ పేజీలో



# ఔటర్‌పై మరింత భద్రత

(మొదటి పేజీ తరువాయి)

వల్ల 14 శాతం ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వీటిని నివారించవచ్చని వివరించారు. అనంతరం రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఐఏఎస్ మాట్లాడుతూ.. ప్రమాదాల కట్టడికి తమ శాఖ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్యంగా వాహనాల ఫిట్‌నెస్, టైర్ల నాణ్యత తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఓఆర్ఆర్ పైనా రోడ్ సేఫ్టీపై ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అదనపు సీపీ తప్సీర్ ఇక్బాల్, ఎన్‌హెచ్ఏఐ డీజీఎం పి. మీరా అనుష, ఎన్‌హెచ్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రవణ్ ప్రకాష్, హెచ్‌జీసీఎల్ సీజీఎం సి. హెచ్. పరమజ్యోతి, జీఎం ఎం. చంద్రశేఖర్, జీహెచ్ఎంసీ ఎస్ఈలు బి. నరేందర్ గౌడ్, డి. కిష్టప్ప, ఐఆర్బీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గిరిశ్వర్ మామిడన్న, సీనియర్ జనరల్ మేనేజర్ సి. సుధీర్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిస్వజిత్ సింగ్ లతో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, ఐపీఎస్, అవినాశ్ కుమార్, ఐపీఎస్, మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ రెడ్డి, ఐపీఎస్, కె. మనోహర్. శ్రీనివాసులు, సైబరాబాద్ డీసీపీలు శేషాద్రిని రెడ్డి, సి. హెచ్. శ్రీనివాస్, ఎన్.కోటి రెడ్డి, పలువురు ట్రాఫిక్ అదనపు డీసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్ కమిటీ నిర్ణయాలపై
# హైకోర్టులో పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

చేశారని ఆరోపించారు. అక్రెడిటేషన్ కార్డులపై తీసుకుంటున్న నిర్ణయాలను తక్షణమే నిలిపివేయాలని కోర్టును కోరారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 ప్రకారం కమిటీల్లో నాలుగు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఉండాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, కేవలం మూడు సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం ఇచ్చి, టీడబ్ల్యూజేఎఫ్‌ను పక్కనపెట్టారని పిటిషన్‌లో తెలిపారు. ఈ వ్యవహారంలో ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్, మీడియా అకాడమీ చైర్మన్‌తో పాటు 33 జిల్లాల డీపీఆర్వోలను ప్రతివాదులుగా చేర్చారు.ఇదే అంశంపై మరో పిటిషన్ కూడా హైకోర్టులో దాఖలైంది. టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుడు, జర్నలిస్టు నంబి పర్వతాలు జీవో ఆర్టీ 229 అమలు విధానాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. జీవో 252 నిబంధనలకు విరుద్ధంగా కమిటీలను ఏర్పాటు చేశారని, అందుకే జీవో 229ను రద్దు చేయాలని కోర్టును కోరారు.రెండు పిటిషన్లలోనూ అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో నిబంధనలు పాటించలేదని పేర్కొంటూ, తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టును అభ్యర్థించారు.

# దీదీ వల్లే.. మోదీకి క్రేజ్!

(మొదటి పేజీ తరువాయి)



పట్టుకున్న చేతులే నేడు కాషాయ జెండాను మోస్తున్నాయి. టీఎంసీ నాయకుల అరాచకాలను భరించలేక, క్షేత్రస్థాయిలో తమను కాపాడే దిక్కులేక లెఫ్ట్ కార్యకర్తలు సామూహికంగా బీజేపీ గూటికి చేరారు. మమత తన అణచివేత ధోరణితో తన పాత శత్రువును అంతం చేసే క్రమంలో, అంతకంటే శక్తివంతమైన, జాతీయ స్థాయి వనరులున్న కొత్త శత్రువు బీజేపీ తానే ఆహ్వానించారు. క్లుప్తంగా చెప్పాలంటే, బెంగాల్‌లో బీజేపీకి కార్యకర్తలను సరఫరా చేసింది మమత అనుసరించిన అప్రజాస్వామిక విధానాలే. గత పదిహేనేళ్లలో తృణమూల్ పాలనలో పెరిగిపోయిన అవినీతి, సిండికేట్ సంస్కృతిపై ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ఈ ఎన్నికల్లో లావా లాగా పేలింది. సందేశ్‌ఖాలీ ఉదంతం నుండి ఆర్.జి. కర్ ఘటన వరకు వరుసగా జరిగిన పరిణామాలు దీదీ మహిళా ఓటు బ్యాంకును సైతం చీల్చివేశాయి. అభివృద్ధి కంటే రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇచ్చిన ఫలితంగా.. గ్రామీణ బెంగాల్ సైతం మార్పు కోరుకుంది. గతంలో కమ్యూనిస్టులకు కంచుకోటల్లాంటి ప్రాంతాలు నేడు బీజేపీకి అఖండ మెజారిటీని అందించడం ద్వారా మమత అహంకార రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడారు. బెంగాల్‌లో ఇక బీజేపీని అడ్డుకోవడం మమతకు ఇక సాధ్యం కాని పనిలా కనిపిస్తోంది. పదిహేనేళ్ల కిందట సున్నా సీట్లతో ఉన్న పార్టీ, నేడు తిరుగులేని శక్తిగా ఎదగడం ఒక పాఠం. రాజకీయాల్లో ప్రత్యర్థిని గౌరవించకపోయినా పర్వాలేదు కానీ, వారి ఉనికినే లేకుండా చేయాలనుకోవడం ఎంతటి ప్రమాదకరమో మమత ఓటమి నిరూపించింది. తన వ్యూహమే తనకు ఉచ్చుగా మారి, తన చేతులతో తానే పెంచి పోషించిన ప్రత్యామ్నాయ శక్తి చేతిలో ఆమె పరాజయం పాలయ్యారు. బెంగాల్ గడ్డపై ఇప్పుడు కాషాయ జెండా రెపరెపలాడుతోంది.. ఇది మమత సృష్టించిన శూన్యం నుండి ఉద్భవించిన నూతన రాజకీయ వాస్తవం.

# ఢీ అంటే ఢీ..!

(మొదటి పేజీ తరువాయి)

అంటోంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులతో బుధవారం రైతు సంగ్రామ సదస్సు నిర్వహించనుంది. తొలుత భారీ సభ నిర్వాహించాలని భావించినా.. అనుమతులు తదితర కారణాలతో సదస్సుగా నిర్వహిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌కు సమాంతరంగా ఈ తేదీనే కిసాన్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కిసాన్‌మేళాను నిర్వహిస్తున్నా... బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు రోజునే వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో కిసాన్‌మేళా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఒకే రోజున రెండు ప్రధాన రాజకీయ కార్యక్రమాలు జరగడం యాదృచ్ఛికమా లేదా వ్యూహాత్మక రాజకీయ కౌంటర్ ప్లాన్‌లో భాగమా అన్న అంశంపై చర్చ కొనసాగుతోంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్గాలు దీనిని తమ సభ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నంగా అభివర్ణిస్తుండగా, కాంగ్రెస్ వర్గాలు మాత్రం రైతుల సంక్షేమం కోసం చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు రాజకీయ రంగు అద్దడం సరికాదని అంటున్నాయి.

### రంగంలోకి బీజేపీ..

పశ్చిమబెంగాల్ ఎన్నికలు కాగానే బీజేపీ నెక్ట్ టార్గెట్ తెలంగాణ అంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు ముందు సైతం ఇలాంటి పోస్టే చేయడంతో ఇప్పుడిక కాషాయదళం తెలంగాణపై పూర్తి ఫోకస్ పెట్టనుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 10న ప్రధాని మోదీ రాష్ట్రానికి రానున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ పరంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభ రాబోయే ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా ఉండనుందనే భావన వ్యక్తమవుతోంది. మొత్తంగా మూడు పార్టీలు ఏదో ఒక కార్యక్రమం పేరుతో జనంలో ఉండటంతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# విజయ్ పొత్తు ఎవరితో?

(మొదటి పేజీ తరువాయి)

ముమ్మరంచేశారు. భావసారూప్య పార్టీలతో పొత్తుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఫోన్‌చేసి ప్రత్యేకంగా విజయ్‌ను అభినందించిన నేపథ్యంలో పొత్తుకు కాంగ్రెస్ ఆసక్తి కనబరుస్తోందనే ఊహాగానాలు ఎక్కువయ్యాయి. వీటిని టీవీకే పార్టీ కొట్టిపారేయలేదు. దీంతో విజయ్ ఏ పార్టీతో పొత్తుకు సిద్ధమవుతున్నారనే ఉత్కంఠ మరింత ఎక్కువైంది. వీలైనంత త్వరగా ప్రభుత్వ ఏర్పాటు కోసం తమను ఆహ్వానించాలని గవర్నర్‌కు టీవీకే పార్టీ అధికారికంగా ఈ--మెయిల్‌లో లేఖ పంపింది. తమకు ఇప్పటికే 108 మంది ఎమ్మెల్యేల మద్దతుందని, రెండు వారాల గడువు ఇస్తే ఆలోపు మరో 12 మంది బయటి ఎమ్మెల్యేల మద్దతుతో శాసనసభలో బలనిరూపణకు సిద్ధమని ఆ లేఖలో పార్టీ పేర్కొంది. లేఖపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. టీవీకే పార్టీకి గవర్నర్ రెండు ఆప్షన్లు ఇచ్చే వీలుంది. అసెంబ్లీ బలనిరూపణ చేసుకోవాలని టీవీకే చీఫ్‌కు గవర్నర్ సమన్లు జారీచేయొచ్చు లేదా భాగస్వామ్య పార్టీల తనకుందని నిరూపించుకుంటూ అధికారిక లేఖను సమర్పించాలని కోరవచ్చు. 118 సీట్లకంటే అధిక మెజారిటీ తనకుందని విజయ్ నిరూపించునే పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు తక్షణం విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించే ఆస్కారముంది. "బయటి ఎమ్మెల్యేల మద్దతుతో విజయ్ మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలే మెండుగా ఉన్నాయి. మరో 6 నెలల తర్వాత కూడా విజయ్ తన బలాన్ని నిరూపించుకోవాల్సిరావొచ్చు"అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.



### చిన్న పార్టీలు కలిసొస్తాయా?

విజయ్ రెండు చోట్ల పోటీచేసిన కారణంగా ఒక స్థానంలో రాజీనామాచేయాల్సిందే. దాంతో ఇప్పుడున్న టీవీకే ఎమ్మెల్యేల సంఖ్య 108 నుంచి 107కు తగ్గుతుంది. టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గంసుగమం అయితే ఈ 107లోనే ఒకరు అసెంబ్లీ స్పీకర్ అవుతారు. అప్పుడు ఆయన బలనిరూపణ వేళ ఓటు వేయడం కుదరదు. దీంతో టీవీకే బలం 106కు తగ్గుతుంది. దీంతో బలనిరూపణ వేళ సాధారణ మెజారిటీ కోసం టీవీకేకు కనీసం మరో 12 మంది సభ్యుల మద్దతు అవసరం. అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం(ఏఎంఎంకే), దేశీయ మూర్పొక్కు ద్రవిడ కళగం, బీజేపీ తలో స్థానంలో గెలిచాయి. సీపీఐ(ఎం), విదుథలై చిరుతైగల్ కట్చి, సీపీఐ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలు తలో రెండు చోట్ల గెలిచాయి. పట్టాలి మక్కల్ కట్చి(పీఎంకే) నాలుగు చోట్ల, కాంగ్రెస్ ఐదు చోట్ల గెలిచింది. ఈ తొమ్మిది పార్టీల్లో కొన్నింటితో కచ్చితంగా పొత్తు పెట్టుకుని అదనంగా 12 మంది సభ్యుల మద్దతును విజయ్ సాధించాల్సిందే. నేడు గవర్నర్ అర్లేకర్‌ను కలిసి తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని టీవీకే చీఫ్ కోరనున్నారని తెలుస్తోంది. మద్దతుగా తన కొత్త ఎమ్మెల్యేలను వెంట తీసుకెళ్లనున్నారని సమాచారం. గవర్నర్ అపాయింట్‌మెంట్ ఖరారు విషయంపై ఇంకా స్పష్టతరాలేదు. మరోవైపు పనయూర్‌లోని విజయ్ ఇంటి వద్ద తమిళపోలీసులు భద్రతను పెంచారు. తిరుచిరాపల్లి ఈస్ట్, పెరంబూర్‌లలో విజయ్ పోటీచేసి రెండుచోట్ల నెగ్గారు. అయితే తిరుచిరాపల్లి ఈస్ట్‌స్థానంలో విజయ్ రాజీనామా సమర్పించే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని పెరంబర్ నుంచే విజయ్ ఎమ్మెల్యే కొనసాగే ఛాన్సుంది.

### టీవీకే శాసన సభాపక్ష నేతగా విజయ్

విజయ్ మంగళవారం కొత్తగా ఎన్నికైన తమ పార్టీ ఎమ్మెల్యేలతో పార్టీ కార్యాలయంలో సమావేశమై పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా విజయ్‌ను టీవీకే శాసనసభాపక్షనేతగా ఎన్నుకున్నారు. తర్వాత పార్టీ సైద్ధాంతిక నేతలకు విజయ్ నివాళులర్పించారు. పెరియార్ ఈవీ రామస్వామి, బీఆర్ అంబేడ్కర్, కె.కామరాజ్, వేలు నచియార్, అంజలాయ్ అమ్మళ్‌లకు విజయ్ నివాళులర్పించారు. "234 మంది సభ్యులుండే అసెంబ్లీలో 118 మంది మద్దతుతో మేం బలనిరూపణలో విజయం సాధించబోతున్నాం"అని సమావేశం తర్వాత టీవీకే నేత నంజిల్ సంపత్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేలను చెన్నై ఈసీఆర్‌లోని ఓ రిసార్టుకు తరలించారు.

### జీవితాంతం రుణపడి ఉంటా: విజయ్

సాక్షి, చెన్నై: ఎన్నికల్లో విజయం సాధించిన సినీ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మంగళవారం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తమిళనాడులోని చిన్నవారు, యువకులు, పెద్దలు అందరికీ జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఆయన ఎక్స్‌లో మంగళవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి తనను హేళన చేసిన వారు, చులకనగా చూసిన వారికి ప్రజలే గట్టిగా ఎన్నికల ఫలితాల రూపంలో బుద్ధి చెప్పారన్నారు. విమర్శలు, ఒడిదొడుకులు ఎన్నో ఎదురైనా, ముసుగేసుకుని కొందరు విమర్శలు చేసినా, ప్రజలు ఇచ్చిన భరోసా జీవితాంతం గుర్తుండి పోతుందని, అందుకే వారికి జీవిత కాలం రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

### విజయ్ మా మద్దతు కోరారు: కాంగ్రెస్

న్యూఢిల్లీ: తమిళనాడు ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించినప్పటికీ సాధారణ మెజార్టీ కాస్తంత దూరంలో ఆగిపోయిన టీవీకే పార్టీ భావసారూప్య పార్టీల మద్దతు కోసం ఎదురుచూస్తోంది. ఈ క్రమంలో టీవీకే చీఫ్ విజయ్ తమను సంప్రదించారని కాంగ్రెస్ పార్టీ మంగళవారం రాత్రి ప్రకటించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో మాట్లాడారు. "తమిళనాడులో ప్రభు త్వ ఏర్పాటుకు మద్దతు కోరుతూ విజయ్ మమ్మల్ని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, దాని మిత్రపక్షాలు ఎట్టిపరిస్థితుల్లోనూ తమిళనాడులో అధికారం చేజిక్కించుకునేందుకు అవకాశం ఇవ్వబోం. విజయ్ అభ్యర్థన మేరకు, తమిళ ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా నిర్ణయం తీసుకోవాలని తమిళనాడు కాంగ్రెస్ రాష్ట్ర విభాగానికి మేం దిశానిర్దేశం చేశాం. తమిళ ఓటర్ల సెంటిమెంట్‌కు విలువ ఇస్తూ స్వీయనిర్ణయం తీసుకోవాలని టీఎన్‌పీసీసీకి సలహాలు, సూచనలు ఇచ్చాం"అని మీడియాతో కేసీ వేణుగోపాల్ చెప్పారు. 234 సీట్లున్న తమిళనాడులో విజయ్ పార్టీ 108 చోట్ల గెలిచింది. టీవీకేకు కనీసం 12 మంది ఎమ్మెల్యేల అదనపు మద్దతు అవసరం. రాష్ట్రంలో కాంగ్రెస్ ఐదు చోట్ల గెల్చింది. పట్టాలి మక్కల్ కట్చి మరో నాలుగోచోట్ల, సీపీఐ, సీపీఎం చెరో రెండు చోట్ల గెలిచాయి.ఈ నాలుగు పార్టీల మద్దతుతో అంటే ఈ పార్టీల 13 మంది ఎమ్మెల్యేల మద్దతులో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని వార్తలొచ్చాయి.

# రాజీనామా ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారిగా మంగళవారం కోల్‌కతాలో మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. "ఎన్నికల్లో మేం బీజేపీతో పోరాడలేదు. కాషాయపార్టీ కోసం కష్టపడిన ఎలక్షన్ కమిషన్‌తో మేం పోరాడాం. ప్రజాతీర్పుతో మేం ఓడిపోలేదు. కుట్ర చేసి మమ్మల్ని తక్కువ సీట్లకు పరిమితంచేశారు. అలాంటప్పుడు నేను రాజీనామా చేయాలనే ప్రశ్న ఎలా ఉత్పన్నమవుతుంది? నేను ఓడిపోలేదు. లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు రాజీనామాలేఖ సమర్పించే ప్రసక్తే లేదు. అసలు నేను రాజీనామా ఎందుకు చేయాలి? మా ఓట్లను చోరీచేశారు. ఓట్ల లెక్కింపులో భారీ అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో మా గెలుపును అడ్డుకున్నారు. మా పార్టీ నైతికతను దెబ్బతీసేలా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నత్తనడకన కొనసాగించారు. బెంగాల్‌లో జరిగిన లోపభూయిష్ట ఎన్నికలను నా రాజకీయజీవితంలో ఎన్నడూ చూడలేదు. గత 22 ఏళ్లలో ఇలాంటి దారుణాలు ఎప్పుడూ చూడలేదు. చరిత్రలో ఇదొక చీకటి అధ్యాయం. ఈ అధ్యాయంలో ఎన్నికలసంఘమే అసలైన విలన్. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఈసీ కలసికట్టుగా ఖూనీ చేశాయి. అక్రమంగా మమ్మల్ని ఓడించే ప్రయత్నంచేశారు. ఎన్నికల సంఘం ద్వారా మమ్మల్ని ఓడించారేమోగానీ వాస్తవానికి నైతిక విజయం మాదే. వీధి పోరాటాలకు ఎప్పుడూ సిద్ధమే. బీజేపీ అరాచకాలను ఎండగడతా"అని మమత అన్నారు.



### అంతటా దాడులు, బదిలీలు, పక్షపాతమే

"ఎన్నికల ప్రక్రియ మొదలుకావడానికి ముందు నుంచే బెంగాల్ అంతటా కీలకమైన సమర్థులైన ఉన్నతాధికారులపై ఉద్దేశపూర్వకంగా ఈసీ బదిలీ వేటు వేసింది. వందలమందిని అప్రాధాన్య స్థానాలకు తరమేసింది. మా పార్టీ, మా పార్టీతో సంబంధమున్న సంస్థలపై ఈడీ అధికారులను దాడులతో ఉసిగొల్పింది. పక్షపాతధోరణితో రాజ్యాంగబద్ధ సంస్థల నిబద్ధత ప్రశ్నార్థకంగా మారింది. మాపై దాడులతో నిర్ఘాంతపోయి ఇండియాకూటమి నేతలు మాకు ఫోన్‌లు చేసి సంఘీభావం తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్‌గ్యాంధీ, అరవింద్ కేజ్రీవాల్, ఉద్ధవ్ ఠాక్రే, అఖిలేశ్ యాదవ్, హేమంత్ సోరెన్ తదితర అగ్రనేతల నుంచి ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఇకపై విపక్షాల ఇండియా కూటమి బలోపేతం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తా"అని మమత ప్రకటించారు.

### తదుపరి కార్యాచరణ వెల్లడిస్తా

"నేను ఒంటరిదాన్ని కాదు. నాకు తోడుగా పార్టీ అండగా ఉంది. తదుపరి కార్యాచరణను త్వరలో వెల్లడిస్తాం. సమష్టిగా నిర్ణయించి ముందుకెళ్తాం. ఓట్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) బిల్లు అతిపెద్ద కుట్ర. ఎస్ఐఆర్‌తో ఏకంగా 90 లక్షల ఓట్లు తొలగించారు. తర్వాత పోరాటంచేసి 32 లక్షల ఓట్లు కలిపేలా చేశాం. తర్వాత కూడా 7 లక్షల ఓట్లను కలిపారు. కానీ ఇది ఎవరికీ తెలీదు. ఫలితాల వెల్లడి తర్వాత టీఎంసీ నేతలపై దాడులు జరిగాయి. 10 మంది సభ్యులతో నిజనిర్ధారణ కమిటీ వేస్తా. హింసాత్మక ప్రాంతాలను పర్యటిస్తా"అని అన్నారు.

### నన్నూ గెంటేశారు

"ఓట్ల కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్రబలగాలు గూండాల్లా వ్యవహరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చిన నన్ను కూడా నెట్టేశారు. పొట్టపై, వీపుపై నెడుతూ గెంటేశారు. మహిళగా నాతో వాళ్ల అనుచిత ప్రవర్తనతో ఎంతగానో బాధపడ్డా. ఎన్నిసార్లు అభ్యర్థించినా టీఎంసీ ఏజెంట్లను సీఆర్‌పీఎఫ్ జవాన్లు లోపలికి అనుమతించలేదు. ఫిర్యాదు తీసుకోవాల్సిన వాళ్లే ఇలా ప్రవర్తిస్తే ఎలా? జవాన్లంతా అమ్ముడుపోయారు"అని మమత ఆరోపించారు. "పులిలా పోరాడతాం. పోరాటాన్నికొనసాగించి మళ్లీ నూతనోత్తేజంతో పైకిలేస్తాం. అధికార కుర్చీల గురించి మాకు పట్టింపులేదు. మాకు ప్రజలే ముఖ్యం. మా, మాటీ, మనుష్ కు మా వందనాలు. ప్రజాస్వామ్యద్రోహుల కారణంగా మాకు ఓటేయలేకపోయిన వారందరికీ నా క్షమాపణలు"అని మమత అన్నారు.

### బెంగాల్‌కు అమిత్ షా.. అస్సాంకు నడ్డా

సాక్షి, న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో బీజేపీ శాసనసభాపక్ష నేతల ఎంపిక ప్రక్రియను పార్టీ అధిష్టానం వేగవంతం చేసింది. ఈ ఎంపికను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకులను నియమిస్తూ మంగళవారం బీజేపీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంది. బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే బాధ్యతను హోం మంత్రి అమిత్ షాకు అప్పగించారు. ఆయనతో పాటు సహ పరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని నియమించారు. అదేవిధంగా, అస్సాం శాసనసభా పక్ష నేత ఎంపిక కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను పరిశీలకుడిగా అధిష్టానం ఖరారు చేసింది.

### రాజ్యాంగం ఏం చెబుతోంది?

ఎన్నికల్లో ఓడిపోయి అధికారం కోల్పోయిన ముఖ్యమంత్రి తాను రాజీనామా చేయబోనని మొండికేస్తే రాజ్యాంగం ప్రకారం గవర్నర్ తదుపరి కార్యాచరణను అమల్లోకి తీసుకురావచ్చు. ఆ అధికారం రాజ్యాంగం గవర్నర్‌కు ప్రసాదించింది. శాసనసభ అనేది శాశ్వతసభ కాదు. ఐదేళ్ల కాలపరిమితి ముగియగానే శాసనసభ రద్దవుతుంది. తదుపరిఎన్నికల్లో మెజారిటీ ఎమ్మెల్యేలున్న పార్టీని కొత్త ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ కోరవచ్చు. పాత సీఎం రాజీనామా చేయాలని ఆదేశించవచ్చు. రాజీనామాచేయకపోతే పాత మంత్రిమండలి, కేబినెట్ మంత్రుల పదవులను గవర్నర్ రద్దుచేస్తారు. ఒకవేళ పాత ముఖ్యమంత్రి తనకు కొత్త ఎమ్మెల్యేల్లో సరిపడా బలం ఉందని విశ్వసిస్తే బలనిరూపణ చేసుకోవాలని గవర్నర్ ఆదేశించవచ్చు. అయితే తాజా ఎన్నికల్లో టీఎంసీ ఎమ్మెల్యేల సంఖ్య సాధారణ మెజారిటీకి సరిపడా లేదు కాబట్టి బలనిరూపణలో మమత ఓడిపోవడం ఖాయం. మెజారిటీ సీట్లు సాధించిన పార్టీనే గవర్నర్ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. మే ఆరోతేదీ (నేటి)తో టీఎంసీ ప్రభుత్వ కాలపరిమితి ముగుస్తోంది. దీంతో రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం చూసినా టీఎంసీ పాలన ముగిసినట్లే. మమత ఆటోమేటిక్‌గా సీఎం పదవిని కోల్పోయినట్లే లెక్క. గవర్నర్ కోరనిది ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం కూడా మమతకు లేదు.

# UAE పై దాడులు

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామిక ప్రాంతంలో డ్రోన్ దాడి కారణంగా సంభవించిన అగ్నిప్రమాదంలో భారతీయులు గాయపడిన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ దాడిని ఇరాన్ పాల్పడిందని ఖూజు ఆరోపించింది. యూఏఈపై దాడుల్లో ముగ్గురు భారతీయులు గాయపడ్డారని ప్రధాని తెలిపారు. పౌరులు, మౌలిక సౌకర్యాలను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని మోదీ హెచ్చరించారు. యూఏఈకి భారత్ సంఘీభావం తెలుపుతోందని నరేంద్ర మోదీ వెల్లడించారు. చర్యలు, దౌత్యం ద్వారా సమస్యల పరిష్కారానికి భారత్ మద్దతిస్తుందన్నారు. హర్మూజ్ మీదుగా సురక్షిత నౌకయానం అత్యంత కీలకమని పేర్కొన్నారు. శాశ్వత ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, ప్రపంచ ఇంధన భద్రత అవశ్యకమని మోదీ స్పష్టం చేశారు. "ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటానికి కారణమైన యూఏఈపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము. పౌరులను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదు. భారతదేశం యూఏఈకి గట్టి సంఘీభావం తెలుపుతుంది. చర్చలు, దౌత్యం ద్వారా అన్ని సమస్యల శాంతియుత పరిష్కారానికి తన మద్దతును పునరుద్ఘాటిస్తుంది. " అని ప్రధాని మోదీ X పోస్ట్‌లో పేర్కొన్నారు.

## బెంగాల్ పీఠంపై
# కూర్చునేది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

తలెత్తింది. ఆ కుర్చీకి తామే అర్హులమంటూ రాష్ట్ర ముఖ్యనేతలు బీజేపీ అధిష్టానం వద్ద వాదనలు గట్టిగా వినిపిస్తున్నారు. వీరి వాదనల్లో ఎవరి వాదనకు అగ్రనేతలు మోదీ, అమిత్‌షా ద్వయం సమ్మతి తెలుపుతుందో త్వరలో తేలిపోనుంది. అయితే మమతను ఒంటిచేత్తో మట్టికరిపించిన రాష్ట్ర రాజకీయ దురంధరుడిగా ఘనత సాధించిన సువేందు అధికారికే సీఎం పీఠం దక్కే అవకాశముందని ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే గుజరాత్ మొదలు మధ్యప్రదేశ్, హరియాణా, ఉత్తర ప్రదేశ్‌దాకా ప్రతిసారీ కొత్త ముఖాలకు అవకాశమిచ్చి?చన బీజేపీ అధిష్టానం ఈసారి పశ్చిమబెంగాల్‌లోనూ కొత్త వారికి ఛాన్స్ ఇచ్చే ఆస్కారముందనే వాదనా తెరమీదకొచ్చి?చంది. ఈ నేపథ్యంలో ఐదారుమంది నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారి గురించి క్లుప్తంగా.. బెంగాల్‌లో అత్యధిక మందికి చిరపరిచితమైన నేత. గతంలో మమతాబెనర్జీకి కుడిభుజంగా ఉంటూ నందిగ్రామ్‌లో రైతు ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నేత తర్వాత టీఎంసీకి తిలోదకాలిచ్చి కమలదళంలో చేరి కీలక నేతగా ఎదిగారు. గతంలో నందిగ్రామ్‌లో మమతను ఓడించి ఈసారి భవానీపూర్‌లోనూ మమతకు ఓటమి రుచిచూపించారు. క్షేత్రస్థాయిలోనూ పార్టీపై పట్టుసాధించిన సువేందుకు సీఎం అయ్యే అవకాశాలు మిగతావారికంటే మెరుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నారదా స్టింగ్ ఆపరేషన్ ఉదంతంలో లంచం తీసుకుంటూ కెమెరా కంటికి చిక్కి పరువుపోగొట్టుకున్నారు.

### సమిక్ భట్టాచార్య

ఆర్ఎస్ఎస్ మూలాలున్న భట్టాచార్య ఇటీవలే పశ్చిమబెంగాల్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు ఆరంభించారు. ఎన్నికల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారు. అగ్రనేతల సుడిగాలి పర్యటనలను సమన్వయంచేసుకుంటూనే సొంతంగా పలు ప్రచారకార్యక్రమాల్లో పాల్గొని టీఎంసీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించి ప్రజల్లో గుర్తింపుపొందారు. పార్టీలో నేతలను ఏకతాటి మీదకు తీసుకురావడంలో దిట్టగా పేరొందారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల్లోనూ పార్టీని విస్తరింపజేసే సత్తా ఈయనకు ఉందని అగ్రనాయకత్వంలోనూ ఈయన మంచిపేరు సంపాదించారు. ఈయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే మాటా వినిపిస్తోంది.

# రూ.కోటితో 17 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

- నాల్కో సీఎస్సార్ నిధులతో మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం
- దుర్శేడు, కిసాన్‌నగర్‌లలో ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) మే 5**




కరీంనగర్ నగర ప్రజల శారీరక దృఢత్వాన్ని పెంపొందించే దిశగా నగరంలో రూ.కోటికి పైగా వ్యయంతో 17 డివిజన్లలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ ఓపెన్ జిమ్‌లను ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఫిట్ ఇండియా" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తూ, నాల్కో సంస్థ సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జిమ్‌ల నిర్మాణం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని కిసాన్‌నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో, దుర్శేడు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్‌లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె. సంగప్ప, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలయప్ప ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గడ్డం అరుంజయ్, గడ్డం అనూష మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో పూర్తిగా ప్రైవేట్ సంస్థల సీఎస్సార్ నిధులతోనే ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు, దైనందిన పనులతో బిజీగా ఉండే ప్రజలు శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఈ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని 17 డివిజన్లలో ఈ సౌకర్యాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ ఈ ఓపెన్ జిమ్‌లను వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గత ఆరేళ్లలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, వాటితో సీసీ రోడ్లతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.



## 23వ వార్డులో ప్రజలకు ఉపయోగపడే కీలక కార్యక్రమం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 5**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని 23వ వార్డులో ప్రజలకు ఉపయోగపడే కీలక కార్యక్రమం నిర్వహించబడింది, కౌన్సిలర్ జంగం కల్పన, ఆధ్వర్యంలో, వార్డు ప్రజలకు సౌకర్యంగా ఆధార్ కార్డు అప్డేట్ మరియు కొత్త ఆధార్ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, తమ ఆధార్ కార్డులలో పేర్లు, చిరునామా, మొబైల్ నంబర్ వంటి వివరాలను అప్డేట్ చేసుకుంటున్నారు. అలాగే ఆధార్ కార్డు లేని వారు కొత్తగా నమోదు చేసుకుంటూ ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రజలకు ఇలాంటి సేవలను వారి దగ్గర లోనే అందుబాటు లోకి తీసుకురావడం పట్ల స్థానికులు కౌన్సిలర్ జంగం కల్పన,కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జంగం కల్పన, మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు అత్యవసరం. అందుకే ప్రజలు ఇబ్బంది పడకుండా, వార్డు స్థాయిలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని తెలిపారు. ఇంకా ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మొత్తం మీద 23వ వార్డులో ఈ కార్యక్రమం ప్రజల నుండి మంచి స్పందన పొందుతోంది.




## జివిబిఎల్ కపిల కరీంనగర్ రెగ్యులర్ బిజినెస్ మీట్

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) మే 05**

నగరంలోని స్థానిక ప్రకృతి హోటల్‌లో ఈ రోజు గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ కపిల కరీంనగర్ ఆధ్వర్యంలో రెగ్యులర్ బిజినెస్ మీట్ ఘనంగా నిర్వహించారు. వైశ్య వ్యాపార వేత్తల ఐక్యత, పరస్పర సహకారం, వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. సంస్థ చైర్మన్ సి.ఏ. యెల్లంకి అనిల్ కుమార్ జివిబిఎల్ కపిల ప్రత్యేకత గురించి మాట్లాడుతూ ప్రతి వ్యాపార విభాగం నుండి కేవలం ఒక్కరినే సభ్యునిగా ఎంపిక చేసి, ఆయా సభ్యుల వద్ద లభించే వస్తువులు, సేవలను ఇతర సభ్యులకు నాణ్యమైనవి, సరసమైన ధరలకు అందించే విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానం సభ్యుల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర వ్యాపార వృద్ధికి దోహదపడుతోంది అని అన్నారు. ప్రస్తుతం జివిబిఎల్ కపిల కరీంనగర్‌లో మొత్తం 110 మంది సభ్యులు ఉన్నారు. సంస్థ చైర్మన్‌గా సి.ఏ. యెల్లంకి అనిల్ కుమార్, ఆపరేషనల్ హెడ్‌గా గంప సాయి కృష్ణ, కోశాధికారిగా పుల్లూరి సంతోష్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండు బిజినెస్ మీటింగ్స్‌ను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల ద్వారా సభ్యులు పరస్పరం పరిచయాలు పెంపొందించుకోవడంతో పాటు వ్యాపార అవకాశాలను విస్తరించుకుంటున్నారు. వ్యాపార కార్యక్రమాలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి అనేక సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను కూడా జివిబిఎల్ కపిల నిర్వహిస్తోంది. ఆషాఢ మాసంలో మెహందీ సంబరాలు, దసరా వేడుకలు, సంక్రాంతి సంబరాలు, హోలీ వేడుకలు వంటి పండుగలను సభ్యులు కుటుంబ సమేతంగా ఒక కుటుంబంలా ఆనందంగా జరుపుకుంటున్నారు. వ్యాపారాభివృద్ధితో పాటు సామాజిక, సాంస్కృతిక బంధాలను బలోపేతం చేస్తూ జివిబిఎల్ కపిల కరీంనగర్ ఒక ఆదర్శ వాణిజ్య వేదికగా ముందుకు సాగుతోందని సభ్యులు తెలిపారు.



## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు సంపూర్ణ మద్దతు..నరేష్ కుమార్ నర్సింగోజు

**మేడిపల్లి, మే 5 (ప్రజాతీర్పు)**

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భాజపా ఘన విజయాన్ని నమోదు చేసిన సందర్భంగా మేడిపల్లి లోని ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ యందు భాజపా లీగల్ సెల్ న్యాయవాదులు మట్టపల్లి శ్రీనివాస్ మరియు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు ఆధ్వర్యంలో న్యాయవాదులు స్వీట్లు పంచుతూ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు మాట్లాడుతూ మే 10 వ తారీఖున సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి భారీ బహిరంగ సభకు న్యాయవాదులంతా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశ అభివృద్ధి కోసం మరియు తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మద్దతు ప్రకటించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగు శ్రీకాంతుడు, బజార్ కిరణ్ గౌడ్,రవి గౌడ్, బోరంపేట వంశీకృష్ణ, చంద్రశేఖర్, రాజేందర్, భారత్, సాయిలు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి సీఎంగా మళ్లీ రంగస్వామి!.. ఐదవసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధం

చెన్నై, మే 5: శాంత స్వభావం, మృదుభాషిగా పేరొందిన ఎన్ రంగస్వామి.. పుదుచ్చేరి సీఎంగా ఐదవసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఏప్రిల్ 9న జరిగిన ఎన్నికల్లో ఆయన పార్టీ ఏఐఎన్ఆర్సీ నేతృత్వంలోని ఎన్డీయే ఘన విజయాన్ని అందుకుంది. పోటీ చేసిన 16 స్థానాల్లో ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలను గెలుచుకుంది. 10 స్థానాల్లో పోటీచేసిన బీజేపీ నాలుగింటిని కైవసం చేసుకుంది. కేవలం 30 మంది సభ్యులున్న పుదుచ్చేరి అసెంబ్లీలో మెజారిటీ మార్క్-16 కాగా, ఎన్డీయే కూటమి 18 చోట్ల విజయం సాధించింది. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా కూటమి ఆరు స్థానాలకు పరిమితమైంది. డీఎంకే ఐదు స్థానాలు, కాంగ్రెస్ ఒక స్థానంలో గెలుపొందాయి. సిట్టింగ్ ఎంపీ, మాజీ సీఎం వీ వైతిలింగంతో సహా కాంగ్రెస్ అభ్యర్థుల్లో చాలామంది ఓటమిపాలయ్యారు.

## మంచిర్యాల : సింగరేణిని బ్రతికించండి మా జీవితాలలో వెలుగులు నింపండి.

**(అరికిల్ల జయకుమార్,మంచిర్యాల మండల్, ప్రజా తీర్పు) మే6**

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే సింగరేణి కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు సంస్థకు అవసరమైన బొగ్గు గనులను కేటాయించాలని తద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా చూడాలని సంస్థలో విధులు నిర్వహిస్తూ దేశానికి అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి తోడ్పాటునందిస్తున్న కుటుంబాలలో విద్యావంతులైన నిరుద్యోగులు ఎంతో మంది ఈ సంస్థ భవితవ్యాన్ని కోరుకుంటూ ఇక్కడే జీవించే అవకాశం తమకు దక్కుతుందని లేదంటే పట్టాలు చేత పట్టుకొని దేశాలు తిరిగే దేశదిమ్మరులుగా మారే దుర్భర పరిస్థితి దాపురిస్తుందని గత దశాబ్దంనర కాలంగా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో అడ్డు తగులుతోందని కనుకనే ఈ సంస్థకు నూతన గనులు రాక ఉన్న భూగర్భ గనులు మూసేస్తూ ఓపెన్ కాస్ట్ లు గా మారుస్తున్నారని ఈ చర్యల వల్ల ఇక్కడికి యువతకు బ్రతుకుతెరువు దక్కడం లేదని రెండు సంవత్సరాల క్రితం జరిగిన తెలంగాణ పార్లమెంట్ శాసనసభ ఎన్నికలలో అంతకు ముందున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని అయినా కూడా నూతన గనులు ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్ట వంతులుగా ఇక్కడి నిరుద్యోగులు మిగులుతున్నారని మరోవైపు పది నెలలుగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ కూడా నిలిపివేసి దిగిపోతున్న కార్మిక కుటుంబాలలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు ప్రజల ఓట్లతో అధికార పగ్గాలు చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని తమకు ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడం వల్ల తమ జీవితాలలో చీకటి అలుముకుందని తమ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిల మారిందని గత పాలకులు సింగరేణిలో అవినీతిని పెంచి పోషించి ప్రైవేటీకరణ ఔట్సోర్సింగ్ పేరుతో కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు దోచిపెడుతూ వాళ్లు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి తమ జీవితాలను ఆగం చేశారని అది చిలికి చిలికి గాలివానగా మారి తమ పాలిట శాపంగా పరిణమించిందని ఇప్పటికైనా సింగరేణి సంస్థకు కొత్తగనులు కేటాయించడంలో జాప్యాన్ని పాలకులు నివారించడం లేదని మెడికల్ ఇన్వాల్యుడేషన్ సమయంలో అన్ఫిట్ అయినా వందలాది మందికి ఇప్పటికీ ఉద్యోగాలు కల్పించలేదని ఇప్పుడేమో సంస్థలో ఉండాల్సిన దానికంటే ఉద్యోగస్తులు ఎక్కువయ్యారని కారణం చూపుతూ ఉద్యోగాలు కల్పించడం లేదని ఏదో ఒక కుట్ర తోటి సింగరేణి సంస్థను యాంత్రికరణ కాంట్రాక్టీకరణ పేరుతో కనుమరుగు చేసే ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఈ పరిణామాలతో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఏం చేయాలో తెలియని భయానక పరిస్థితులు నిరుద్యోగులకు ఏర్పడుతున్నాయని ఇక్కడి కార్మిక కుటుంబాల్లో దినదినం గండంగా ఎప్పుడు ఎలాంటి సర్క్యులర్లను యాజమాన్యం జారీ చేస్తుందోనని భయాందోళనలు అధికమవుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి రక్షణ కోసం నూతన గనుల ప్రారంభించి తమకు జీవనోపాధిని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కార్మిక కుటుంబాలు నిరుద్యోగ యువకులు కోరుతున్నారు.

## అత్యధికంగా ఓట్లు పోలైన టీవీకే అభ్యర్థి ఎవరో తెలుసా?

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే(ఎఖ) విజయదుందుబి మోగించిన విషయం తెలిసిందే. ఆ పార్టీ 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే ఆ పార్టీ టికెట్‌పై తొలిసారి పోటీ చేసిన ఎంఎల్ విజయప్రభు అత్యధిక మెజారిటీతో గెలిచారు. రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు గెలుచుకున్న టీవీకే నేతగా ఆయన నిలిచారు. మాదవరం నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేశారు. రెండో స్థానంలో ఉన్న అభ్యర్థి కన్నా.. టీవీకే అభ్యర్థి విజయప్రభుకు 1,90,462 ఓట్లు అధికంగా పోలయ్యాయి. విజయప్రభు తొలిసారి ఎమ్మెల్యేగా ఎంట్రీ ఇచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి అతను అత్యధికంగా ఓట్లను గెలుచుకున్నారు.



## ఘనంగా మత్తమారి శ్రీనివాస్ 60వ జన్మదిన మరియు షష్ఠి పూర్తి వేడుకలు

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 4**

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మత్తమారి శ్రీనివాస్ 60వ జన్మదిన మరియు షష్ఠి పూర్తి వేడుకలు సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వారి నివాసం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మత్త మారి సూరిబాబు పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్ కుటుంబంతో పిల్లాపాపలతో సంతోషంగా గడపాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని కాలక్షేపం గడపాలని ఆ తర్వాత,సమయానుకూలంగా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాసేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముచ్చల్ల మల్లయ్య కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్,గెల్లి జైరాం, మునుమందా రమేష్, కటకం సతీష్, రేగుంట రాజలింగు, బండి రాము, అల్లం కిషన్, సిల్వేరు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 05 (ప్రజాతీర్పు ):**



ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్, భవేశ్ మిశ్రా త్రాగునీటి అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీటి కొరత రాకూడదని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు అంతా గతంలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటి సరఫరా లో ఆటంకాలు ఎదురైతే, సమస్యలు తీర్చేందుకు తగు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే కడెం ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం పూర్తయ్యేలోపు గేట్లకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటినుంచి గేట్ల మరమ్మత్తుల చర్యలు పూర్తిచేస్తే వర్షాకాలం ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇరిగేషన్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ 5వ రోజు

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 5**



వేసవిలో ప్రజలకు డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం కల్గించేందుకు ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నామని జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప మరియు దేవాపూర్ గ్రామ పంచాయతీలో కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో,ఆదాని సిమెంట్ కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షులు, ట్రస్ట్ కోశాధికారి కొక్కిరాల సత్యపాల్ రావు గారి నేతృత్వంలో ఉచిత అంబలి పంపిణీ 5వ రోజుకు చేరింది...ఈ సందర్భంగా ఈ రోజు డీసీసీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణ ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ద్వారా,ట్రస్ట్ కోశాధికారి సత్యపాల్ రావు గార్ల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు మండలంలో చేపడుతున్నారని రానున్న మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం పి టి సి లు పార్వతి మల్లేష్, మెరుగు శంకర్ లు,మల్కపల్లి సర్పంచ్ రఘు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ రావు,అప్పాల శేఖర్,అన్నం కుమార్,కనక రాజు,సజ్జనపు ఆనంద చారి, జాడి శంకరయ్య, ఒల్లేపు రాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్,ఉత్తురి రవి, వసంత్,సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు




# పూలే విగ్రహంపై దాడి అమానుషం:

- ఎస్ఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్
- తెల్లాపూర్ ఘటనపై తీవ్ర ఆగ్రహం.
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

**వెంకటాపురం, మే 5, (ప్రజాతీర్పు):**

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొందరు దుండగులు అగౌరవపరచడంపై సమతా సైనిక దళ్ ( ఎస్ ఎస్ డి) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా స్పందించారు. సామాజిక విప్లవ యోధుడు, బహుజన ఆత్మగౌరవ ప్రతీక అయిన పూలే విగ్రహాన్ని కాలితో తన్ని, మూక దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. పట్టపగలే, పోలీసుల సమక్షంలోనే ఈ దారుణం జరగడం వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందేమోనని నగేష్ అనుమానం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, దళిత, బహుజన ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు శక్తులు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన సమయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలపై దాడులు చేయడం అంటే సమాజంలోని అణగారిన వర్గాల అస్తిత్వంపై దాడి చేయడమేనని, ఇలాంటి అరాచక శక్తులను అణచివేయడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై జాతీయ భద్రతా చట్టం ( ఎన్.ఎస్.ఎ) లేదా పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా చేసి, అదే స్థలంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, మరింత ఘనంగా మహాత్మా పూలే విగ్రహాన్ని పునరుద్ధరించాలి. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## మొక్కజొన్న కొనుగోలులో జాప్యం చేసి రైతులను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి తగదు

యువ నేత బాజీరావ్ అన్న

**(కపిల్ వాగ్మారే సీర్ కే,ప్రజా తీర్పు భైంసా,) 05 మే**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలాల్లోని పుస్పూర్, కాండ్లి,మరియు నగర్ తండా రైతుల మొక్కజొన్న, కొనుగోలు సమస్యల గురించి స్థానిక మరియు జిల్లా అధికారులతో మాట్లాడి త్వరితంగా సంచుల,రవాణా మరియు గోదాముల వ్యవస్థ పూర్తిచేసుకుని కొనుగోలు చేయాలని మాట్లాడిన ముథోల్ నియోజకవర్గం యువనేత బాజీరావు అన్నగారు.ప్రభుత్వానికి నిజంగా రైతు సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే మొక్కజొన్నని కొనుగోలు చేయాలని డిమాండ్, చేయడం జరిగింది.ఎలాంటి వ్యవస్థ పూర్తి చేసుకోకుండానే కొనుగోలు కేంద్రాలను ఎలా ప్రారంభించారని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాశాఖ అధికారికి ఆత్మీయ సన్మానం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా,) 05 మే**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానం సాధించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, దర్శనం భోజన్న గారికి పి ఆర్ టి యు టి ఎస్, సంఘ పక్షాన సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టినరేంద్రబాబు, బి వి రమణ రావు,మరియు వివిధ మండలాల జిల్లా రాష్ట్ర మండల కార్యవర్గ సభ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ రాద్ధాంతం: కేఎల్ఆర్

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే05**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కొనుగోళ్ల కేంద్రాల వద్ద రాజకీయం, రాద్ధాంతం చేస్తూ.... అన్నదాతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం, కందుకూరు మండలాల వ్యవసాయ అధికారులతో కిచ్చెన్న మాట్లాడారు. అకాల వర్షాలు వచ్చినా.. ప్రతీ గింజ కొనేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.అవసరమైతే కాంగ్రెస్ నాయకులు కూడా కొనుగోలు కేంద్రాల పరిశీలించి రైతులకు ఇబ్బందులు రాకుండా అండగా ఉండాలని సూచించారు. వేసవి తాపంతో అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా సహాయం చేయాలని చెప్పారు.రైతులకు ఏకకాలంలో రుణాలు మాఫీ చేశామని.. బోనస్ ఇస్తున్నా... సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని కేఎల్ఆర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతు రుణాలను మాఫీ చేయలేదు... అన్నదాతలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏం మొఖం పెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తున్నారని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 5**



వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను తబలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు. పంట సాగు సమయంలో అవసరం మేరకు మాత్రమే యూరియా, డి ఎ పి వినియోగించాలని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని, పంట సాగులో ఏమైనా అవసరమున్నట్లయితే అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



## విద్యుత్ భద్రతా వారోత్సవాలు

**రామడుగు, మే 05 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గంగాధర, అలుగునూరు సబ్‌డివిజన్ల పరిధిలో విద్యుత్ భద్రతా వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ ఉద్యోగులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో ఎర్త్ రాడ్, సేఫ్టీ బెల్ట్, హెల్మెట్ వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే లైన్ క్లియర్ తీసుకునే సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రవీందర్, డివిజన్ ఇంజనీర్ (టెక్నికల్) ఉపేందర్, డివిజన్ ఇంజనీర్ (రూరల్) కరీంనగర్ ఎం. తిరుపతి, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ బి. సత్యనారాయణ, చొప్పదండి, రామడుగు, గంగాధర, అలుగునూరు, చెంజర్ల, మానకొండూరు మండలాలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈలు) మరియు వారి సిబ్బంది పాల్గొని, విద్యుత్ భద్రతకు సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు.

## స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**గోదావరిఖని, మే 5 ( ప్రజాతీర్పు):**

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 6న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల పరిశీలనతో పాటు ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో పాటు కులం, ఆదాయం ధృవపత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.



## బాసర ఐఐఐటిలో విద్యార్థులకు నైపుణ్యాత్మక విద్యా బోధన అందించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 05(ప్రజాతీర్పు )**

బాసర ఐఐఐటీలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన విభాగాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న విద్యా విధానం, అధ్యాపకుల వివరాలు, వసతి సౌకర్యాలు, సదుపాయాలు, విద్యార్థులు సాధించిన విజయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్యాంపస్ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా బోధనలో ఆధునిక, సులభతర పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం యూనివర్సిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ను, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సమావేశంలో వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పవన్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి.

- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -- చర్ల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 5**



భద్రాద్రి కొత్తగూడం జిల్లా చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి--ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, కొనుగోలు ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి పూర్తి చేసిన ఇల్లు, చినిగిరి రాజు రూఫ్ స్థాయిలో ఉన్న ఇల్లు, కారం నాగరాజు స్లాబ్ దశలో ఉన్న ఇల్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడాలని, పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన ఇళ్లకు గ్రౌండింగ్ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం, మందుల నిల్వ గది, వంటగది, అవుట్ పేషెంట్ విభాగం తదితర విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను తనిఖీ చేశారు.ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతపై దృష్టి సారిస్తూ శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలన్నారు.ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకుని, సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, శుభ్రత, మౌలిక సదుపాయాలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ముకేశ్ ,ఏ ఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈ లు అరుణ్,రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాల వద్ద ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ మే 05 (ప్రజా తీర్పు)**



రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం వచ్చేవరకు వ్యవసాయ క్షేత్రాల వద్దనే అరబెట్టుకుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని, వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం ఆరబెట్టడం వలన అకాల వర్షాలు వలన పెద్ద ఎత్తున నష్టంవాటిల్లుతుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మక్కలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో వ్యవసాయ మార్కెట్ మరియు గ్రామాల్లో పలు వరి కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ క్షేత్రాల వద్ద ఆరబెట్టి తేమ శాతం వచ్చిన తర్వాతనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ లో మక్కలు, వరి ధాన్యానికి సరిపడ స్థలం లేనందున వరి ధాన్యాన్ని దగ్గరలోని గ్రామాల వరి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని, ఏఎంసి లో వరి ధాన్యం ఆరబెట్టడం వలన అకాల వర్షాల వలన ఎక్కువ మొత్తంలో నష్టంవాటిల్లుతుందని ఇట్టి విషయాన్ని రైతులు గమనించాలని, మక్కలను వ్యవసాయ మార్కెట్ లో కొనుగోలు చేస్తామని తెలిపారు. మక్కల విభాగం ప్రాంతంలో వరి ధాన్యం పొయ్యకూడదని, అలాగే ఏఎంసి లో పల్లపు ప్రాంతంలో ధాన్యం ఆరబెట్టకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని దయచేసి పల్లపు ప్రాంతంలో ధాన్యాన్ని పొయ్యకుండా చర్యలు తీసుకోవాలని ఏఎంసి అధికారులను ఆదేశించారు. తేమ శాతం వచ్చి లిఫ్ట్ చెయ్యడానికి ధాన్యం తయారుగా ఉందని రైతులు కలెక్టర్ కి తెలపగా వెంటనే డిఎం సివిల్ సప్లై కి ఫోన్ చేసి సరిపడినన్ని లారీలను పంపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, ఏఎంసి ఛైర్మన్ తిరుపతి రెడ్డి ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# సర్వీస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- ప్రమాదకర కరెంటు పోల్స్ తొలగింపుపై దృష్టి

**గోదావరిఖని మే 5, (ప్రజాతీర్పు)**

ఎన్టీపీసీ పరిధిలో జరుగుతున్న సర్వీస్ రోడ్డును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారు. రోడ్డుపై జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డుకు మధ్యలో ఉండి ప్రయాణికులు, వాహనదారులకు ప్రమాదంగా మారుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆయన సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ పరిశీలనలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డులో మొరాయిస్తున్న యంత్రాలు

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**హుస్నాబాద్ మే 05 (ప్రజా తీర్పు)**

హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ లో నాసిరకం వైరింగ్, నాసిరకం బ్రేకర్, (తక్కువ ఆంప్స్ బ్రేకర్ ) వల్ల ధాన్యం పట్టే యంత్రాలు గత నాలుగు రోజులుగా మొరాయిస్తున్నాయని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. యంత్రాలు ఒక్క నిమిషం నడిచే లోపే బ్రేకర్ పడిపోతుంది. మార్కెట్ యార్డ్ ఆధునిక భవనం నిర్మించినప్పుడు సదర్ కాంట్రాక్టర్ తక్కువ అంప్స్ బ్రేకర్, తక్కువ గేజ్ వైర్లు బిగించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్ని రోజులుగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నప్పటికీ మార్కెట్ డైరెక్టర్లు, చైర్మన్లు మార్కెట్ నుండి కొంతవరకు బడ్జెట్ పెట్టి సరి చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన యంత్రాలు నడిచే విధంగా మార్కెట్ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పక్షాన కోరారు. మార్కెట్లో కరెంటు సప్లై చేసే వైర్లు అల్యూమినియం కాక కాపర్ వైర్లు ఉంటే కరెంటు నాణ్యతగా ఉంటుందని అన్నారు. మార్కెట్లో 20 నుండి 30 వరకు మిషన్లు అందుబాటులో ఉన్నా కూడా కరెంటు ఆటంకం వల్ల నడవలేకపోతున్నాయని అన్నారు. ఒకటే ఫేసు నుండి మార్కెట్ మొత్తం సప్లై చేయడం వల్ల తరచూ బ్రేకర్ పడిపోవడం జరుగుతుందని, బ్రేకర్ పడిపోవడంతో రైతులే తరచూ వేసుకుంటున్నారని తెలిపారు. బ్రేకర్ వేసే సందర్భంలో రైతులకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. కరెంటు మెయిన్ ఫేసును నాలుగైదు రకాలుగా విభజించి నాలుగైదు బ్రేకర్లు అమరిస్తే ఈ పరిస్థితి మెరుగవుతుందని చెప్పారు.



# ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కొనుగోళ్లు, నిల్వలు, రవాణాపై సమగ్ర సమీక్ష
- వేడి గాలుల నేపథ్యంలో కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని ఆదేశం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 5:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ, మంథని గంగపురి ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాలకు వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను స్వయంగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో తార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని, గన్నీ బ్యాగుల సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వేడిగాలుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు, కార్మికులకు అవసరమైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏడీఏ అంజని, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో జన్మదిన వేడుకలు: సుద్దాల అమితేశ్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 05**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని శంకర్ రావు పేట గ్రామంలో జన్మించిన సుద్దాల అమితేశ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు మే 5 2026న తన 17వ పుట్టినరోజు సందర్భంగా సుద్దాల అమితేశ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని, సుప్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మండపంలో వేద పండితుల ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు విశేషాలు:పుట్టినరోజు సందర్భంగా సుద్దాల అమితేశ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రార్థనలు చేశారు సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు ప్రసాదం దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సుద్దాల మహేష్ స్వరూప చెల్లెలు సమీక్ష పాల్గొన్నారు

# బీసీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- మే 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- జీపీఏ ఆధారంగా సీట్ల కేటాయింపు

**(దుర్గం నగేష్ ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 5:**

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ తొలి సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ మణి దీప్తి తెలిపారు. జిల్లాలోని గురుకులాల్లో ప్రవేశాలకు ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదని, పదో తరగతిలో విద్యార్థులు సాధించిన జీపీఏ (గ్రేడ్) ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు. బాలురకు సుల్తానాబాద్, కాటారం, రామగుండం కేంద్రాల్లో కలిపి 240 సీట్లు, బాలికలకు పెద్దపల్లి, రామగుండం, సుల్తానాబాద్, గుంజపడుగు కేంద్రాల్లో 320 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు మే 12లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు సమర్పించేందుకు అధికారిక వెబ్‌సైట్లు: mjptbcwreis.telangana.gov.in, mjptbcadmissions.org/MJP-inter ఇప్పటికే బీసీ గురుకుల పాఠశాలల్లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, వారి వివరాలు సంబంధిత పాఠశాలల నుంచే పంపబడతాయని తెలిపారు. జిల్లాలోని అర్హులైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ మణి దీప్తి కోరారు.

# మహేశ్వరం చౌరస్తాలో బీజేపీ విజయోత్సవ వేడుకలు

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.05**



మహేశ్వరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాల్లో పార్టీ సాధించిన అఖండ విజయాన్ని పురస్కరించుకుని మహేశ్వరం చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాదరి జంగయ్య యాదవ్,ఎం.సుదర్శన్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కుండే వెంకటేష్,జిల్లా కార్యదర్శి ఎ.యాదయ్య గౌడ్,సుదర్శన్ యాదవ్,కుమార్ దేశ్యనాయక్,కాసాని వెంకటేష్,బుగ్గని శంకర్,కాసుల సురేష్,పాండు నాయక్,పంతు నాయక్,హన్మంతు నాయక్,పరమేష్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,పార్టీ సాధించిన విజయం దేశ ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# తమిళనాడులో కొత్త రాజకీయ చరిత్ర

- విజయ్ దళపతి ఘన విజయం, అణగారిన వర్గాల ఆశల పునాది.

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.5**



డాక్టర్ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రావ్, పెరియార్ రామస్వామి, ఛత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురువు ఆశీస్సులతో తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు చోటు చేసుకుంది. దశాబ్దాలుగా డీఎంకే,అన్నా డీఎంకే పార్టీలకే మద్దతు ఇస్తూ వచ్చిన ప్రజలు ఈసారి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని, బడుగు బలహీన వర్గాల నాయకుడు,పేదల బిడ్డగా గుర్తింపు పొందిన టీవీకే అధినేత విజయ్ దళపతికి ఘన విజయం అందించారు. ఈ విజయంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ -- ఇది కేవలం ఒక నాయకుడి విజయం మాత్రమే కాకుండా,దేశవ్యాప్తంగా అణగారిన, దళిత,పీడిత వర్గాల రాజకీయ శక్తి పెరుగుదలకు నాంది అని పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు,అడ్డంకులను అధిగమిస్తూ సామాజిక సేవలో ముందుండిన విజయ్ దళపతి విజయం,సమాన హక్కుల సాధనకు దారితీసే కీలక అడుగుగా అభివర్ణించారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు


**ఎర్రుపాలెం, మే 05 (ప్రజాతీర్పు)**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామంలో ఇటీవల టిఇపిఏ సభ్యుడు పొట్టపింజర చిట్టిబాబు సతీమణి స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ)వ్యవస్థాపకుడు దార మధు వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఇపిఏ సభ్యులు చప్పిడి అనూష వెంకట్రావు, తంగిరాల నరసింహారావు పాల్గొన్నారు.

# మాసాయిపేట భారత్ పెట్రోల్ బంక్ లో CNG గ్యాస్ తక్కువ వస్తుందని వాహనదారుల ఆవేదన

- పెట్రోల్ బంక్ ను సందర్శించి యజమానిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 5.**




మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని భారత్ పంపులో జచీ+ లో అవకతవకలు పట్టించుకోని తూనిక కొలతల శాఖ అధికారులు గత కొద్దిరోజులుగా మాసాయిపేట్ భారత్ పెట్రోల్ పంపులో జచీ+ గ్యాస్ తక్కువ వస్తుందని వాహనదారులకు ఇబ్బందిగా మారిన పెట్రోల్ బంక్ 200 రూపాయలు దాటితే 200 ప్రెషర్ వస్తుంది తప్పితే అప్పటి వరకు వంద నుంచి 150 లోపల ప్రెషర్ వస్తుంది. ఇది ఎందుకు ఇలా అవుతుందని గతంలో రిపేరు చేస్తున్న వారిని అడిగితే గ్యాస్ నిల్వ ఉంచిన దగ్గర బటన్ ఆన్ చేసుకోవాలని తెలపడం జరిగింది. కానీ గ్యాస్ వెహికల్ లో జచీ+ నింపే సిబ్బందిని అడిగితే మాకేం సంబంధం లేదు ఎంత వస్తే అంత కొట్టడమే మా యబాధ్యత ఏదైనా ఉంటే కంప్లీట్ చేసుకోండి అని మాట్లాడుతున్నారు. తప్పు బంకు యజమానిదా రిపేర్ చేస్తున్న మెకానిక్ గా ఇంత జరుగుతున్న ఇప్పటివరకు కనీసం బంకులను పరిశీలించని తూనికల కొలతల శాఖ అధికారులద ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే బంకును సందర్శించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా వాహనదారులు మోసపోకుండా జచీ+ ఆన్ చేయగానే 200 స్పీడ్ తో రావాల్సిన గ్యాస్ తక్కువ వస్తుంది దీనిపై విచారణ చేపట్టి బంకు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వాహనదారుల డిమాండ్.



## పెండింగు బిల్లులు చెల్లించాలి..

### ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి....

**చిగురుమామిడి మే 05 (ప్రజా తీర్పు)**

మార్చి ఏప్రిల్ నెలల పెండింగు పారితోషకాలు చెల్లించాలని చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు పెంచుతామన్న వేతనాలు పెంచకుండా వచ్చే పారితోషకాలు రెండు నెలలవి మార్చి,ఏప్రిల్ పారితోషకాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నన్నారు.రెండు నెలల నుంచి ఆశా కార్యకర్తలు పారితోషకాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.2023 సెప్టెంబర్ 25వ తేదీ నుంచి 15 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తల వద్దకు కాంగ్రెస్ నాయకులు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తల వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని సమ్మె చేస్తున్న వారికి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇప్పుడు ప్రతి నెలనెల వచ్చే పారితోషకాలు కూడా ఇవ్వడం లేదని, పెండింగులో 3 సంవత్సరాల లేప్రసి బిల్లులు,ఎలక్షన్ డ్యూటీ,ఎగ్జామ్ డ్యూటీలు చేసిన బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు.మెడికల్ జిల్లా కలెక్టర్,డిఎంఎచ్ఓ, మంత్రులు ఎంఎల్ఎలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా,ఛలో హైదరాబాద్ పేరిట రాస్తారోకోలు చేసినా తమ పట్ల ప్రభుత్వ పెద్దలలో చలనం రావడం లేదన్నారు.ఆశాలకి 18,000ల ఫిక్స్ వేతనంబి నిర్ణయించి ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లు కూడా పరిష్కరించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగెల్లి పద్మ,మండల కార్యదర్శి బోయిని ప్రియాంక,కోశాధికారి పార్నంది అంజలి, సరోజన, పుష్ప, శ్వేత, లక్ష్మి తిరుమల, కవిత, కమల, సునీతపాల్గొన్నారు.



## మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ

**గోదావరిఖని మే 5 ,(ప్రజా తీర్పు):**

మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలంటే ఆ రంగంలో జరుగుతున్న మార్పులను నిరంతరం గమనిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ సూచించారు. మెప్మా, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణను పూర్తి చేసిన 50 మంది స్వశక్తి మహిళలకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, టైలరింగ్ వృత్తిలో ఉన్న మహిళలను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు యూనిఫామ్ కుట్టే ఆర్డర్లలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన స్వశక్తి మహిళలకు వృత్తి నైపుణ్యాభివృద్ధికి మెప్మా ద్వారా ఉచిత సహకారం అందిస్తామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓలు, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్డి సాధించిన జీడిఅనిల్ కుమార్ కు గణసన్మానం...

**చిగురుమామిడి మే 05 (ప్రజా తీర్పు)**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన జీడి అనిల్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగంలో పరిశోధన చేసి ఇటీవల కాలంలో పీ హెచ్ డి పట్టా పొందారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ ను మంగళవారం బొమ్మనపల్లిలో బీఎస్పీ నియోజకవర్గ నాయకులు వేల్పుల రాజు,బోయిని బాబు అంబేద్కర్ సంఘాల నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిల్ కుమార్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,కష్టపడుతూ చదువుకొని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ప్రధాన పాత్ర పోషించి పీ హెచ్ డి సాధించడం మండలానికి గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చదువు పట్ల ఆసక్తి కలిగి అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.కాగా అనిల్ కుమార్ స్వగ్రామం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి అయినప్పటికీ అనిల్ కుమార్ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామాల్లోని అమ్మమ్మ వాళ్ళ ఇంటి వద్ద చిన్నప్పటి నుండి తన విద్యాభ్యాసం ఉన్నత చదువులు చదివి పి హెచ్ డి సాధించాడు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి అంబేద్కర్ యువజన , బోయిని బాబు,తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతా డీసీపీ శంతను సిన్హాపై ఈడీ లుకౌట్ నోటీసులు.. మనీ లాండరింగ్ కేసులో జారీ

కోల్‌కతా డీసీపీ శంతను సిన్హా బిశ్వాస్‌పై ఈడీ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. మనీ లాండరింగ్ కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో ఈడీ నోటీసులు ఇచ్చింది. శంతను దేశం విడిచి వెళ్లకుండా చూడాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. అతడికి ఇప్పటికే పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసినప్పటికీ అతడు హాజరుకాకపోవడంతో లుకౌట్ నోటీసులు ఇచ్చినట్లు ఈడీ తెలిపింది. ఈడీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అల్లర్లు, హత్యాయత్నం, నేర కుట్రలకు సంబంధించి కోల్‌కతాకు చెందిన సోనా పప్పు అనే వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ ప్రభంజనం

- టాపర్లకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్)మే. 05**







రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీ విద్యా వికాస్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మండలంలోని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ కి మంచి పేరు తెచ్చినందుకు అభినందిస్తూ.. శాలువాతో విద్యార్థిని విద్యార్థులకు సత్కరించి బొక్కటను అందజేయడం జరిగింది స్కూల్ యజమాన్యం సైతం విద్యార్థుల పట్ల మంచి శ్రద్ధ వహించి మండలంలోని టాపర్లుగా నిలిచే విధంగా ప్రయత్నం చేసినందుకుగాను యజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఎండి. బుసుర 570 మార్కులు, మంచె నికిత 545 మార్కులు యాదగిరి శ్వేత 530 మార్కులు మరో ముగ్గురు విద్యార్థులు 529, మార్కులు 513, 510, మార్కులు సాధించారు మిగతా విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో పాస్ కావడంతో పాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచె రాఘవేందర్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే 100% ఫలితాలతో పాటు మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ బండారి లింగం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి దశరథ, కుండే కుమార్, వార్డు సభ్యులు మరియు మాజీ వార్డు సభ్యులు నాయకులు యువకులు, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



## సబితా ఇంద్రారెడ్డి జన్మదినం




### వికలాంగుడికి ట్రై సైకిల్ అందజేత, రక్తదానం.

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.05**

మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మామిడిపల్లి గ్రామం రంగనాయకుల కాలనీలో సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కాలనీకి చెందిన వికలాంగుడు కచేరే సచిన్‌కు ట్రై సైకిల్ (బ్యాటరీ సైకిల్)ను మామిడిపల్లి మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్,కామేష్ రెడ్డి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా సేవా భావాన్ని చాటుతూ పలువురు అభినందనలు తెలిపారు.

## ఐ-ప్యాక్‌తో సమాజ్‌వాదీ ఒప్పందం రద్దు

### తమిళనాడు, బెంగాల్ ఫలితాలతో కలవరపాటు




న్యూఢిల్లీ: తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో 2027 యూపీ ఎన్నికల కోసం ఐ-ప్యాక్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని సమాజ్‌వాదీ పార్టీ రద్దు చేసుకుంది. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐ-ప్యాక్' బెంగాల్‌లో అధికార తృణమూల్, తమిళనాడులో అధికార డీఎంకేకు తన సేవల్ని అందించింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఐప్యాక్‌తో పనిచేసిన అధికార పార్టీల ఓటమి, బలమైన నాయకురాలుగా పేరొందిన మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గంలో ఓటమిపాలవ్వటం.. సమాజ్‌వాదీ పార్టీ వర్గాల్ని కలవరపాటుకు గురిచేశాయి. అంతేగాక ఐప్యాక్ ఎదుర్కొంటున్న న్యాయపరమైన చిక్కులు, సమాజ్‌వాదీ పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో ఐప్యాక్‌తో కుదిరిన ప్రతిపాదిత ఒప్పందం అమల్లోకి రాకుండానే ముగిసినట్టు తెలిసింది.



## తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మిషన్ భగీరథలో అంతరాయం కలిగితే తక్షణ ప్రత్యామ్నాయాలు
- వేసవి యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

**(దుర్గం నగేష్ ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 5 :**

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, వేసవి యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. గ్రామాల్లో కొత్త గృహ కనెక్షన్లను గ్రామపంచాయతీ నిధుల ద్వారా వేగంగా మంజూరు చేయాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి నీటి వృథాను నివారించాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ (ాసూ=) ట్యాంకుల చిన్నపాటి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

అలాగే ఇందిరమ్మ హౌసింగ్ పథకం పురోగతిని వేగవంతం చేయాలని, లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని బట్టి బిల్లులు చెల్లించడం, నమోదు వివరాలను సమయానుసారం నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చంద్రర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు

**(ఏర్రోజు విష్ణు చారి, ప్రజా తీర్పు ప్రతినిధి సిద్దిపేట) మే 5**

| Name of the College | courses and Seats Allotted |
|---|---|
| MJPTBCWR Junior College for Boys, Dubbak at Habshipur | CEC-40, MEC-40 |
| MJPTBCWR Junior College for Boys, Gollapally at Kondapak | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Girls, Jagadevpur | MPC-40, BiPC-40, CEC-40, MEC-40 |
| MJPTBCWR Junior College for Boys, Siddipet | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Boys, Narayanraopet | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Boys, Doulthabad | MPC-40, BiPC-40, CEC-40, MEC-40 |
| MJPTBCWR Junior College for Girls, Gajwel at Ponnala | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Girls, Sheripally Bandharam | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Girls, Chinthamadaka | MPC-40, BiPC-40 |
| MJPTBCWR Junior College for Girls, Husnabad | MPC-30, BiPC-30, CEC-20 |

సిద్దిపేట జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులాల్లో 2026- 2027 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట్ జిల్లా సమన్వయకర్త డాశ్రీశ్రీబి.గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో(ఎఙజ్ఎఝఃఎఱం-ంఱశీఅం.శితీస్త్ర) రూశ్రీశ్రీ 200/- రుసుము చెల్లించి, ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ గురుకులాల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పదవ తరగతిలో మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు, ఉంటుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని వివిధ బీసీ గురుకులాల్లో సీట్ల వివరాలు, కోర్సుల వివరాలు కింద చూడవచ్చు

# వైభవంగా శ్రీవేంకటేశ్వరుడి రథోత్సవం..

- వివిధ ప్రాంతాల నుండి భారీగాతరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులు..

**చిగురుమామిడి మే 05 (ప్రజా తీర్పు)**



గోవిందా గోవిందా అని గోవిందుడి నామము మార్మోగింది కోరిన కోరికలు ను వెంటనే తీర్చే స్వామివారిగా పేరుఘటించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోశ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘట్టమైన రథోత్సవం కార్యక్రమం మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు,శేషం సుధీర్ చార్యులు,నవీన్ చార్యులు,సముద్రాల శ్రీనివాసచార్యులు, స్వాములవారి ప్రతిమలను అందంగా అలంకరించి రథోత్సవంపై పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళతో పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య ఊరేగించారు.రథోత్సవం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రథాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న సమయంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢనమ్మకంగా భావిస్తారు. భక్తులు రథాన్ని తాడు సాయంతో లాగుతూ ఏడుకొండలవాడా.. వెంకటరమణా గోవిందా..గోవిందా అంటూ స్మరించారు.కొంతమంది భక్తులు నెత్తిపై గండ్ర దీపాలతో,చేతిలో కాగడాలు పట్టుకొని గంటలు తరబడి నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు.వారం రోజులపాటు జరిగిన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో కృషి చేసిన భక్తులకు,ప్రజాప్రతినిధులకు, ఆలయ కమిటీకి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య,సర్పంచ్ జంగ శిరీష మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి వారి కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్,ఆలయ ధర్మకర్తల ఎలగందుల శారద లక్ష్మణ్, కమిటీ సభ్యులు జీల సంపత్,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,ఎలగందుల శేషం శ్రీనివాసచార్యులు ,శేషం నరసింహ చార్యులు,వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పని చేయని మీ సేవ సెంటర్లు ఇబ్బంది పడుతున్న ప్రజలు






**ప్రజాతీర్పు (పాష సయ్యద్ )మే 05**

జిల్లాలో గత 15 రోజులుగా మీ సేవ (వీవమావఘు) కేంద్రాలు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మీ సేవ లలో రుసుము 45 నుండి 90 రూపాయలకు పెంచి ప్రజల పై భారం మోపారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రధాన ఆధారంగా నిలిచే ఈ కేంద్రాలు నిలిచిపోవడం వల్ల సాధారణ ప్రజల నుంచి విద్యార్థులు, వృద్ధులు వరకు అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలు, పట్టణాల్లో మీ సేవ పనిచేయక పోవడం తో ఆదాయం, కులం, నివాసం వంటి ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలకు, విద్యాసంస్థల ప్రవేశాలకు అవసరమైన సర్టిఫికెట్లు ఆలస్యమవడంతో అభ్యర్థులు ఖఆందోళన చెందుతున్నారు. అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, పాస్‌బుక్స్ వంటి సేవలు కూడా నిలిచిపోవడం ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాంకేతిక సమస్యలే కారణమా, లేక నిర్వహణ లోపమా అన్నది స్పష్టంగా తెలియకపోవడంతో ప్రజలు మరింత అయోమయంలో ఉన్నారు. ఈ సందర్భంగా కాన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షులు పాష సయ్యద్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి మీ సేవ కేంద్రాలను పునఃప్రారంభించాలని, సమస్యలను పరిష్కరించి ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోని మీ సేవ సెంటర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.




# అంగరంగ వైభవంగా అంగారక చతుర్థి వేడుకలు

**మంథని, మే-05(ప్రజాతీర్పు)**



శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుందని విశ్వాసంతో అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతా వరణం నెలకొంది. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో పేర్కొనబడింది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష స్వీకరించడం ఎంతో శ్రేయస్కరంగా భావిస్తున్నారు. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమిం చేందుకు సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా కొనసాగుతున్న ఆచారం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణలు చేసి మోదకాలు, ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. శ్రావణమాసంలో వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టత కలిగినదిగా భావిస్తారు. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువైన గణనాథుని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం కావడం, అలాగే నవగ్రహాల్లో కుజ గ్రహ దోష నివారణ కోసం మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గణపతయే నమః" అని స్మరిస్తూ విఘ్నేశ్వరుని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయని విశ్వాసం. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి జరగగా, ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థిని అంగారక చతుర్థిగా పిలుస్తారు. ఈ రోజున రాత్రి 9 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజలు చేసి భోజనం చేయడం శ్రేయస్కరంగా భావిస్తారు. ఉపవాస దీక్ష పాటిస్తే జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణపతి దేవాలయాన్ని అందంగా అలంకరించారు. దేవతలలో ముందుగా పూజించబడే విఘ్నేశ్వరుని ఆరాధనతో అన్ని కష్టాలు తొలగి శుభాలు కలుగుతాయని నమ్మకంతో భక్తులు దీక్షను స్వీకరిస్తున్నారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక (దూర్వాలు) సమర్పించడం, 21 ఉండ్రాళ్లు నైవేద్యంగా పెట్టడం ప్రత్యేకంగా భావిస్తారు. చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ముఖ్యమైన ఆచారంగా కొనసాగుతోంది. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

# చెన్నై పాంచ్ పటాకా.. ఢిల్లీపై అలవోక విజయం

## శాంసన్ సూపర్ ఇన్నింగ్స్

ఢిల్లీ: ఐపీఎల్-19లో పడుతూ లేస్తూ సాగుతున్న చెన్నై సూపర్ కింగ్స్.. వరుసగా రెండో విజయం సాధించి ప్లేఆఫ్స్ రేసును రసవత్తరంగా మార్చేసింది. మంగళవారం ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే.. ఢిల్లీ క్యాపిటల్స్‌ను వారి సొంతగడ్డపై 8 వికెట్ల తేడాతో చిత్తుచేసి సీజన్‌లో ఐదో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. ఢిల్లీ నిర్దేశించిన 156 పరుగుల ఛేదనను 17.3 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి పూర్తిచేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ఓపెనర్ సంజూ శాంసన్ (52 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లతో 87 నాటౌట్) మరో కీలక ఇన్నింగ్స్ ఆడగా కార్తీక్ శర్మ (31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 41 నాటౌట్) అతడికి అండగా నిలిచాడు. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ.. మరోసారి పేలవ బ్యాటింగ్‌తో నిర్ణీత ఓవర్లలో 155/7కే పరిమితమైంది. సమీర్ రిజ్వి (24 బంతుల్లో 4 సిక్సర్లతో 40 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (31 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 38) ఆదుకోకుంటే ఆ జట్టు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ (2/22) రెండు వికెట్లు తీయగా అకీల్ (1/19), ముకేశ్ (1/31) ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఈ గెలుపుతో ప్లేఆఫ్స్ రేసులో సీఎస్‌కే ముందంజ వేయగా మరోవైపు ఆరో ఓటమితో క్యాపిటల్స్ తమ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది.



### నిలిచి గెలిపించిన శాంసన్

బంతి ఆధిపత్యం చెలాయించిన పిచ్‌పై ఛేదన అంత తేలికేమీ కాదని తెలియడానికి చెన్నైకి పెద్దగా టైమ్ పట్టలేదు. పవర్ ప్లేలో ఆ జట్టు రుతురాజ్ (6) వికెట్‌ను కోల్పోవడమే గాక చేసింది 44 పరుగులే. స్టార్క్, ఎంగిడి పొదుపుగా బౌలింగ్ చేయడంతో పర్యాటక జట్టు పవర్ ప్లేలో సైతం సింగిల్స్ మీదే దృష్టిపెట్టింది. ఎంగిడి బౌలింగ్‌లో స్కేర్ లెగ్, లాంగాన్ మీదుగా భారీ సిక్స్‌లు కొట్టిన ఉర్విల్ (17).. అక్షర్ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. 50 రన్స్ చేరడానికి ఆ జట్టు 7.2 ఓవర్లు ఆడాల్సి వచ్చింది. కానీ క్రీజులో కుదురుకునేదాకా నెమ్మదిగా ఆడిన సంజూ.. మరో కీలక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

నటరాజన్ వేసిన 9వ ఓవర్లో రెండు ఫోర్లతో గేర్ మార్చిన అతడు, ఆ తర్వాత ఎక్కడా తగ్గలేదు. కుల్‌దీప్ 12వ ఓవర్లో అయితే 6, 6, 4తో విరుచుకుపడ్డాడు. 32 బంతుల్లో అర్ధ శతకం సాధించిన సంజూ.. స్టార్క్ మరుసటి ఓవర్లోనూ రెండు బౌండరీలు బాది స్కోరుబోర్డును వంద దాటించాడు. నట్టూ వేసిన 15వ ఓవర్లోనూ రెండు సిక్స్‌లు, ఫోర్‌తో 20 రన్స్‌ను రాబట్టి తన జట్టును గెలుపు దిశగా నడిపించాడు. నట్టూ బౌలింగ్‌లోనే సిక్స్, ఫోర్‌తో కార్తీక్ లాంఛనం పూర్తిచేశాడు.

### మళ్లీ తడపడి..

ఒక మ్యాచ్‌లో ధాటిగా ఆడితే మరోదాంట్లో తేలిపోతున్న ఢిల్లీ.. ఈ పోరులో అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. బ్యాటర్లకు కఠిన సవాల్ విసిరిన పిచ్‌పై చెన్నై స్పిన్నర్లు చెలరేగడంతో క్యాపిటల్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి తక్కువ స్కోరుకే పరిమితమైంది. ఆ జట్టులో రిజ్వి, స్టబ్స్ మినహా మిగిలినవారెవరూ 20 పరుగుల మార్కునూ దాటలేక చతికిలపడ్డారు. అకీల్‌కు తొలి ఓవర్లోనే రెండు బౌండరీలతో స్వాగతం పలికిన నిశాంక (19).. ముకేశ్ ఓవర్లో మిడాన్‌లో బ్రెవిస్ చేతికి చిక్కడంతో ఆ జట్టు వికెట్ల పతనం మొదలైంది. కేఎల్ రాహుల్ (12)ను అకీల్ బోల్తా కొట్టించాడు. ఇదే జోష్‌లో నూర్ తన వరుస ఓవర్లలో కరుణ్ నాయర్ (13), నితీశ్ రాణా (15)ను పెవిలియన్‌కు పంపడంతో మ్యాచ్‌పై సీఎస్‌కే మరింత పట్టుబిగించినట్టైంది. గుర్జప్‌నీత్ విసిరిన 11వ ఓవర్ ఆఖరి బంతిని ఆడబోయిన ఢిల్లీ సారథి అక్షర్ (2).. కవర్స్‌లో అకీల్ చేతికి చిక్కడంతో ఢిల్లీ 69/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రిజ్వి, స్టబ్స్ వికెట్ కాపాడుకునేందుకే ఆడటంతో ఢిల్లీ స్కోరుబోర్డు ముందుకు కదల్లేదు. 15.2 ఓవర్లకు ఆ జట్టు స్కోరు వంద పరుగుల మార్కును అందుకోగా చెన్నై బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసి క్యాపిటల్స్‌ను భారీ స్కోరు చేయకుండా అడ్డుపడ్డారు. ఈ జోడీ 8 ఓవర్లపాటు క్రీజులో నిలిచినా చేసింది 65 పరుగులే. స్టబ్స్ భారీ స్కోరు చేయలేక విఫలమైనా అన్షుల్ 18వ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన రిజ్వి ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చే యత్నం చేశాడు. ఆఖర్లో అశుతోష్ శర్మ (14) రెండు సిక్సర్లతో క్యాపిటల్స్ స్కోరును 150 పరుగుల మార్కును దాటించాడు.

### సంక్షిప్త స్కోర్లు

ఢిల్లీ: 20 ఓవర్లకు 155/7 (రిజ్వి 40లి, స్టబ్స్ 38, నూర్ 2/22, ఒవర్టన్ 1/5);

చెన్నై: 17.3 ఓవర్లకు 159/2 (సంజూ 87లి, కార్తీక్ 41లి, అక్షర్ 1/25, ఎంగిడి 1/30)



# గంగాపురి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**మంథని, మే-05(ప్రజాతీర్పు)**

మంథని మునిసిపల్ పరిధిలోని గంగాపురి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించి ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం మంథనిలోని గంగాపురి ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో అవసరమైన తార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని, గన్నీ బ్యాగుల సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వేడిగాలుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏ డి ఏ అంజని, జె ఈ సృజన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో విజయ్ గెలుపు.. త్రిష ఎందుకు ట్రెండ్ అవుతున్నట్టు!

విజయ్ ఎన్నికల విజయం తర్వాత త్రిష పేరు మళ్ళీ వార్తల్లోకి వచ్చింది. వారి మధ్య గత సంబంధాల ఊహాగానాల నుండి, విజయ్ విడాకుల ప్రస్తావన వరకు చర్చ జరుగుతోంది. ఇప్పుడు విజయ్ రాజకీయ ప్రవేశంతో, త్రిష భవిష్యత్తు సినిమానా లేక కీలక రాజకీయ పదవులా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. కోలీవుడ్‌లో త్రిష సీఎం కాబోతుందనే గుసగుసలు కూడా మొదలయ్యాయి. విజయ్‌ఎన్నికల్లో గెలిచి విజిల్ వేస్తుంటే, త్రిష ఎందుకు ట్రెండ్ అవుతున్నట్టు? అని తెలియని వారు ఆరా తీస్తారేమోగానీ, వాళ్ల గురించి బాగా తెలిసిన వాళ్లు మాత్రం సందడిగా చూస్తున్నారు. ఇంకాస్త అడుగు ముందుకేసి సంబరాలు చేసుకుంటున్నారు. విజయ్‌ఎన్నికల్లో గెలిచి విజిల్ వేస్తుంటే, త్రిష ఎందుకు ట్రెండ్ అవుతున్నట్టు? అని తెలియని వారు ఆరా తీస్తారేమోగానీ, వాళ్ల గురించి బాగా తెలిసిన వాళ్లు మాత్రం సందడిగా చూస్తున్నారు. ఇంకాస్త అడుగు ముందుకేసి సంబరాలు చేసుకుంటున్నారు. పుట్టినరోజున త్రిష తిరుపతిలో దర్శనం చేసుకుంటే అందరూ విజయ్ కోసమే ప్రత్యేకంగా దర్శనానికి వెళ్లారని అనుకున్నారు. అందరి మాటలకూ ఆజ్యం పోసేలా తిరుపతి నుంచి నేరుగా విజయ్ ఇంటికే చేరుకున్నారు చెన్నై సుందరి. విజయ్ విడాకులకు కారణం ఓ నటి అని విజయ్ సతీమణి సంగీత చెప్పినప్పుడు అందరూ త్రిష వైపే చూశారు. అయినా డోంట్ కేర్ అన్నట్టే ప్రవర్తించారు విజయ్ అండ్ త్రిష. ఆ మధ్య ఓ నిర్మాత ఇంటి పెళ్లికి ఇద్దరూ కలిసే వెళ్లి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యారు. విజయ్ ఎన్నికల్లో బిజీ అవుతున్న కొద్దీ త్రిష ఫిల్మోగ్రఫీలో నెంబర్ తగ్గ సాగింది. దీంతో త్రిష ఇక సినిమాలకు దూరమవుతారా? అని చర్చ షురూ అయింది. అదేం లేదనే మీనింగ్ వచ్చేలా త్రిష ఏదో చెప్పి కన్విన్స్ చేయడానికి ట్రై చేశారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020